ప్రజాశక్తి





బుధవారం 10 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఉద్యోగాల కోసం క్యూ కట్టారు...

ఎండలోనే ఐటి కంపెనీ వద్ద బారులు తీరిన యువతీ యువకులు

ప్రజాశక్తి - గన్నవరం

పక్క ఫొటోలో క్యూ కట్టిన జనాన్ని చూస్తుంటే ఇటీవల గత కొంతకాలంగా యూరియా కోసం బారులు తీరిన రైతన్నలు గుర్తుకువస్తారు. అయితే ఇక్కడ క్యూ కట్టింది రైతన్నలుకాదు. ఎన్నో ఏళ్లుగా భారతావనిని పట్టిపీడిస్తున్న నిరుద్యోగ భూతంతో నిలువుగాళ్లపై గంటల తరబడి నిరీక్షించిన యువతీ యువకులు. ప్రభుత్వ ఉద్యోగాలే కాదు ప్రైవేటు ఉద్యోగాలకు సైతం క్యూలో నిలబడి నిరుద్యోగం ఏ స్థాయిలో ఉందో కళ్లకు కట్టేలా పడిగాపులు పడిన భావి భారత యువకులు. ఉద్యోగం కోసం ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండలోనే నిల్చొన్న యువతీ యువకులు. ఉద్యోగం దక్కితే చాలంటూ నిరీక్షించిన నిరుద్యోగ సైన్యం. కృష్ణాజిల్లా గన్నవరంలోని హెచ్‌సిఎల్ కంపెనీ ఉద్యోగాల కోసం యువతీ యువకులు మంగళవారం బారులు తీరిన దృశ్యాలు నిరుద్యోగ తీవ్రతకు అద్దంపట్టాయి.

హెచ్‌సిఎల్ కంపెనీలో ఉద్యోగాల కోసం ఈ ఏడాది జనవరిలో ప్రకటన జారీ చేశారు. అప్పట్లో 900 మంది వరకూ ఉద్యోగాల కోసం వచ్చారు. ఇంటర్వ్యూలు నిర్వహించి 260 మందిని తీసుకున్నారు. మిగిలిన వారిని రెండోసారి పిలుస్తామని పంపేశారు. మళ్లీ కంపెనీ నుంచి లెటర్ రావడంతో 600 మందికిగా యువతీ యువకులు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చారు. వీరిలో కంప్యూటర్ కోర్సు చదువుకున్న వారు 270 మంది ఉన్నారు. బీటెక్ పూర్తి చేసిన వాళ్లు 210 ఉండగా, ఇంటర్మీడియట్లో కంప్యూటర్ చేసిన వాళ్లు 120 మంది ఉన్నారు. డేటా ఎంట్రీ పోస్ట్ నుంచి కంప్యూటర్ విభాగంలో వివిధ రకాల పోస్టుల్లో సెలక్షన్ కోసం యువతీ యువకులు పరుగున వచ్చారు. కంపెనీ నిర్వాహకులు 10 గంటలకు ఇంటర్వ్యూలు మొదలుపెట్టి రెండు గంటల వరకు కొనసాగించారు. ఎండ వల్ల ఇబ్బంది పడిన భరిస్తూ ఇంటర్వ్యూలకు వెళ్లారు. ఇంటర్వ్యూలు పూర్తయిన తర్వాత కొద్ది మందిని ఎంపిక చేసి మిగిలిన వారిని మూడోసారి పిలుస్తామని చెప్పి పంపేశారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, గోదావరి జిల్లాలతోపాటు హైదరాబాదు నుండి కూడా పెద్ద సంఖ్యలో వచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగం ఎంత తీవ్రంగా ఉందో మమ్మల్ని చూసి అర్థం చేసుకోవచ్చని పలువురు నిరుద్యోగులు వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎగబడ్డారంటే అర్థం ఉంటుందని, కానీ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం కోసం జిల్లాలు దాటుకుని వచ్చామని ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు యువకులు చెప్పారు. ఇంటర్ పూర్తి చేసుకుని కంప్యూటర్ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రారంభంలో రూ.12 వేల నుంచి రూ.14 వేల వరకు జీతం ఇస్తున్నారని తెలిసింది. బీటెక్, కంప్యూటర్ కోర్సులో అనుభవం కలిగిన వారికి రూ.22 వేల నుంచి రూ.25 వేల వరకు జీతం ఇస్తున్నట్లు చెప్తున్నారు. గుర్తింపు పొందిన ఐటి కంపెనీల్లో హెచ్‌సిఎల్ ఒకటి. అందుకే ఈ కంపెనీలో ఉద్యోగం కోసం వచ్చామని యువతులు లావణ్య, శ్రీలక్ష్మి తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో జెసి తనిఖీలు

ప్రజాశక్తి- నందిగామ : ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని మన గ్రోమోర్, చందర్లపాడు మండలం కొనయపాలెం పిఎసిఎస్‌లను జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా మంగళవారం తనిఖీ చేశారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యతను, స్టాక్ పరిస్థితిని పరిశీలించారు. రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మకూడదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు యూరియా, నానో యూరియా వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకష్ణ, నందిగామ ఎడి శ్రీనివాస్, నందిగామ, చందర్లపాడు తహాశీల్దార్లు, మండల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.



నందిగామలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సొసైటీలే వెన్నెముక

కెడిసిసిబి చైర్మన్ నెట్టెం రఘురాం

ప్రజాశక్తి - తిరువూరు : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకని మాజీ మంత్రి, కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (కెడిసిసిబి) చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) అధ్యక్షుల శిక్షణ తరగతులను కెడిసిసి తిరువూరు బ్రాంచ్ కార్యాలయంలో ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, నిల్వ సౌకర్యాలు ఏర్పాటు చేయడం, రైతుల పొదుపులను ప్రోత్సహించడం, ప్రభుత్వ పథకాలు, పంట బీమా ప్రయోజనాలను అందించడంలో సొసైటీలు కీలకంగా వ్యవహరించాలని అన్నారు. రుణాల వసూళ్లు, లావాదేవీల్లో పారదర్శకత పాటించడం, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర వహించడం కూడా సొసైటీల ముఖ్య కర్తవ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి డాక్టర్ ఎస్ శ్రీనివాసరెడ్డి, సీఈఓ శ్యాం మనోహర్, జిఎం రంగబాబు తదితరులు పాల్గొన్నారు.



అధ్యక్షులు శిక్షణా తరగతులలో మాట్లాడుతున్న కేడీసీసీబి చైర్మన్ నెట్టెం రఘురాం



గన్నవరంలో హెచ్‌సిఎల్ కంపెనీ వద్ద బారులు తీరిన యువతీ యువకులు




విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో వందలాది ఆటోలు, ర్యాలీలో మాట్లాడుతున్న సిపిఎం నేత సిహెచ్.బాబురావు (అంతర్‌చిత్రం)



కృష్ణాజిల్లా నందివాడ మండలం జనార్ధనపురం (జొన్నపాడు)లో యూరియా కోసం బారులు తీరిన రైతులు

ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలో ధర్నా చేస్తున్న వైసిపి నేతలు (కింద)



పారదర్శంగా నిత్యావసర సరుకుల పంపిణీ

జెసి ఎస్. ఇలక్కియా

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పారదర్శంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని, దివ్యాంగులు 65 సంవత్సరాల పైబడిన వద్ధులకు ఇంటి వద్దనే నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ విధానన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ ఇలక్కియా గొల్లపూడి లోని 50 నెంబర్ రేషన్ దుకాణాన్ని పరిశీలించి దివ్యాంగురాల్కైన జనమల లక్ష్మీకీర్తి, అనరోగ్యంతో బాదపడుతున్న కనవర్తి బుజ్జి, వద్ధురాల్కైన డి. ఉషారాణిలకు ఇంటివద్ద నిత్యావసర సరుకులను అందజేశారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులను కార్డుదారులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 957 రేషన్ షాపుల ద్వారా 5 లక్షల 90,243 కార్డుదారులకు 8వేల మెట్రిక్ టన్నులు బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన 57,వేల 690 మంది కార్డుదారులను గుర్తించామని వారికి రేషన్ డీలర్ల ద్వారా ఇంటి వద్దనే నిత్యావసర సరుకులను అందజేసే ఏర్పాటు చేశామన్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రతినెలా 1 నుంచి 15వ తేదీలోగా సరుకులు సరఫరా చేయాలని డీలర్లకు ఆదేశించామన్నారు. రేషన్ షాపు పరిశీలనలో డిఎస్ఓ ఏ.పాపారావు ఏఎస్ఓ చల్లా లక్ష్మీనారాయణ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పి.దేవప్రియుడు, కె.రమేష్, రేషన్ దుకాణాల డీలర్ విజయ్, పౌరసరఫరాల సిబ్బంది ఉన్నారు.

ఐఎస్ఎ స్టేట్ బ్రాంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్థీషియాలజిస్ట్స్ (ఐఎస్ఎ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్రాంచ్‌కి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఐఎస్ఎ ఎపి స్టేట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ తెలిపారు. స్టేట్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ పోస్ట్ ఒకటి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఒక పోస్ట్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, భీమవరం, గుంటూరు, నెల్లూరు, అనంతపురం బ్రాంచ్‌ల నుంచి ఒక్కో పోస్ట్‌కు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. అక్టోబర్ 1 నుండి 5వ తేదీ వరకు ఆన్లైన్‌లో ఎన్నికలు నిర్వహించన్నుట్లు డాక్టర్ తారకప్రసాద్ తెలిపారు. ఈనెల 17వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు నామినేషన్లు స్వీకరిస్తామని, నామినేషన్లను ఐఎస్ఎ స్టేట్ సెక్రటరీ డాక్టర్ మదన్మోహన్‌రెడ్డి పేరుతో రాష్ట్ర కార్యాలయానికి చేరేలా పంపాలని కోరారు.

ఆటో కార్మికులకు రూ.25 వేలు వ్వాలి

భారీ ఆటో ర్యాలీ, ధర్నాల్లో నేతల డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : ఉచిత బస్సు పథకానికి ఎవరూ వ్యతిరేకం కాదని, కానీ స్త్రీ శక్తి, ఆటో కార్మికుల సంక్షేమ పథకాలను కలిపి అమలు చేయాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది ఆటో, క్యాబ్ కార్మికులు మంగళవారం విజయవాడలో రోడ్డెక్కారు. ఉచిత బస్సు సదుపాయంతో రోడ్డున పడ్డ ఆటో కార్మికులందరికీ ఏడాదికి రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించాలని, వడ్డీ లేని ఆటో రుణాలు ఇవ్వాలని, ఓలా, ఊబర్, రాపిడో వంటి సంస్థల దోపిడీని అరికట్టాలని, ఆటో గ్యాస్, ఇన్సూరెన్స్ రేట్లలో రాయితీలు కల్పించాలని, పోలీసు, రవాణా శాఖ పెనాల్టీలను పెంచిన జీవో 21 రద్దు చేయాలని కోరుతూ విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఆటో కార్మికుల ర్యాలీ, ధర్నాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, విజయవాడ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు మాట్లాడుతూ స్త్రీ శక్తి అమలుతోపాటే ఆటో కార్మికుల సంక్షేమానికి పథకం ప్రకటిస్తామని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, వాహన మిత్ర మొత్తాన్ని పెంచుతామని, పెనాల్టీలు వేసే జీవో 21 రద్దు చేస్తామని, రుణాలు అందిస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఖాకీ చొక్కా వేసుకుని ఆటో తోలి కార్మికులకు అండగా నిలుస్తామని నాడు మాట ఇచ్చిన నేతలు నేడు మోసం చేయటం తగదన్నారు. ఇప్పటికే ఓలా, ఊబర్, రాపిడో వంటి బడా సంస్థల దోపిడీతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆటో సిఎన్‌సి గ్యాస్, డీజిల్, పెట్రోల్ రేట్లు పెంచడంతో ఆటో, మోటార్ రంగం కుదేలైందన్నారు. వంద రూపాయలున్న సాధారణ పెనాల్టీలను వెయ్యి రూపాయలకు పెంచిందన్నారు. ఇప్పుడు స్త్రీ శక్తి పథకంతో ఆటో కార్మిక కుటుంబాలు బజారున పడ్డాయన్నారు. ఆటో రుణాల కిస్తీలను కూడా కార్మికులు కట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులతో చలో విజయవాడ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ ఆందోళనలో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రూబేన్, హనుమంతరావు, కరీముల్లా, దుర్గావలి, కోటయ్య, నాగేశ్వరరావు, చిన్నా, తిరుపతయ్య, ఏవీ రెడ్డి, రాఘవ, మహిళా డ్రైవర్ ప్రియాంక పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎన్.సిహెచ్.శ్రీనివాస్


మాట్లాడుతున్న కె.దుర్గారావు

లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ జెఏసి ధర్నాకు మద్దతు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ జెఏసి బుధవారం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక పిలుపునిచ్చింది. 10న నిర్వహించనున్నట్లు ధర్నాకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించింది. గ్రంథాలయాలలోని ఉద్యోగాల ఖాళీలను తక్షణం భర్తీ చేయాలని కోరింది.

ఫ్రంట్‌లైన్ హెల్త్ వర్కర్ల సేవలు అభినందనీయం

జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా

విజయవాడ : బేటీ బచావో - బేటీ పడావో- హ్యా సంకల్ప్ అవగాహనలో భాగంగా మంగళవారం ఫ్రంట్‌లైన్ హెల్త్ వర్కర్లకు సామర్థ్య వృద్ధి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాల షెడ్యూల్‌లో భాగంగా విజయవాడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఎఎన్ఎం, ఆశా, ఎడబ్ల్యుడబ్ల్యు ఎంపిహెచ్‌డబ్ల్యులకు సామర్థ్య వద్ధి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఫ్రంట్‌లైన్ హెల్త్ వర్కర్లు ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారని అన్నారు. శిక్షణ ద్వారా వీరిని బలోపేతం చేస్తే పిసిపిఎన్‌డిటి, ఎంటిపి, పోక్సో, బాల్యవివాహ నిరోధక చట్టం, సైబర్ క్రైమ్ నివారణ, పోషకాహారం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన పెరిగి సమాజం మరింత ముందుకు వెళుతుందని అన్నారు. వివిధ అంశాలపై న్యాయవాది సౌజన్య, ఎఎస్ఐ విజయకుమారి, జాన్సన్, గాయత్రి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడ అర్బన్ సిడిపిఒ జోత్స్న సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.




శిక్షణకు హాజరైన ఫ్రంట్‌లైన్ హెల్త్ వర్కర్లు; మాట్లాడుతున్న జిల్లా అధికారి షేక్ రుక్సానా సుల్తానా

పలు రైల్వే ప్రాజెక్టులపై బోర్డు చైర్మన్‌తో ఎంపి బాలశౌరి చర్చ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: లోక్ సభ సబార్డినేట్ లేజిస్లేషన్ చైర్మన్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన మంగళవారం ఢిల్లీలో రైల్వే బోర్డు చైర్మన్ సతీష్‌కుమార్ ఇతర రైల్వే ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వే మంత్రిత్వ శాఖ విధి విధానాల గురించి చర్చించిన బాలశౌరి మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని పలు రైల్వే అంశాలను రైల్వే బోర్డ్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. వాటి వివరాలను మచిలీపట్నం ఎంపీ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. మచిలీపట్నం-రేపల్లె రైల్వే నూతన లైను గురించి రైల్వే బోర్డు చైర్మన్‌తో చర్చించారు. ఈ మార్గం వల్ల కోల్ కతా నుండి చెన్నై వెళ్లే రైళు



మచిలీపట్నం మీదుగా వెళ్లడానికి అవకాశం కలుగుతుందని, ఈ మార్గం గుండా రైళ్లు ప్రయాణిస్తే 70 కిలో మీటర్ల మేరకు దూరం తగ్గడంతో పాటు విజయవాడ జంక్షన్‌పై రైళ్ల ట్రాఫిక్ భారం కూడా కొంతమేరకు తగ్గుతుందని, ప్రయాణ సమయం కలిసి రావడంతో బాటు సరుకు రవాణా ఖర్చులు కుడా గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. రామవరప్పాడు, గూడవల్లి, తెన్నేరు, పెడన, మచిలీపట్నం, పెడన, మెడికల్ కళాశాల, బందరు పోర్ట్, గుడివాడ గేట్ల వద్ద నూతనంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి మరియు రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం కొరకు ప్రతిపాదనలను రైల్వే బోర్డు చైర్మన్‌కు ఎంపి బాలశౌరి అందచేశారు. మచిలీపట్నం నుండి తిరుపతికి ప్రతిరోజూ ఒక రైలు ఏర్పాటు చేయాలని చైర్మన్‌ను కోరారు. ఈ విషయాలను పరిశీలించి సానుకూలంగా త్వరలోనే తగినచర్యలు చేపట్టడం జరుగుతుందని రైల్వే బోర్డు చైర్మన్ సతీష్‌కుమార్ ఎంపి బాలశౌరికి తెలిపారు.



లైంగిక వేధింపుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-పామర్రు: పామర్రు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పాష్)పై మండల పరిధిలోని కురుమద్దాలి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో వర్క్‌షాప్ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ విజయ్ కుమారి,కురుమద్దాలి గ్రామ మహిళా భద్రత కార్యదర్శి కె.ఉదయలక్ష్మి ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిషోర్ బాలికలు,మహిళలు వారు పనిచేసే కార్యాలయాలు,సంస్థలు, కమ్యూనిటీల్లో ఎదురయ్యే లైంగిక వేధింపులను ఎలా ఎదుర్కోవాలో 2013 చట్టాన్ని ఎలా వినియోగించుకోవాలో వివరించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రియల్ సర్వే ప్రకారం ఇప్పటికే68 శాతం మంది మహిళలు వేధింపులకు గురవుతున్నారని ఆ సమస్యను అధిగమించేందుకు అంతర్గత కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పి.శ్రీదేవి, ఎంఎల్ హెచ్పి. తనూజ తదితరులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-గన్నవరం: బుద్దవరం పంచాయతీ లో దోమల నియంత్రణకు మలాథిన్ మందును పిచికారి చేసే కార్యక్రమాన్ని మంగళవారం సర్పంచ్ బడుగు బాలమ్మ, పాలకేంద్రం అధ్యక్షులు గొంది నరేంద్ర ప్రారంభించారు. రమణమ్మ చెరువు, దళిత వాడ ఏరియాలో మురుగు కాలువలతో పాటు ఖాళీగా ఉన్న స్థలాల్లో పెరిగిన మొక్కల్లోనూ, ప్రభుత్వ హాస్టళ్లు స్కూళ్లలోనూ దోమల నిర్మూలన కోసం మందును చెల్లించారు. ఈ సందర్భంగా బాలమ్మ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న దాదాజీ గూడెం, రాజీవ్ కాలనీ, పామర్తి నగర్ సెంటర్, బుద్దవరం ఏరియాలో పూర్తిగా దోమల మందు పిచికారి చేస్తామని చెప్పారు. మురుగు కాలవల్లో నీరు నిలబడకుండా డ్రైన్లను శుభ్రం చేయిస్తున్నామన్నారు. టిడిపి నాయకులు



మందు పిచికారీ చేయిస్తున్న సర్పంచ్ బాలమ్మ, నరేంద్ర

నరేంద్ర మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో దోమల నిర్మూలనకు మందు చెల్లే కార్యక్రమం చేపట్టారన్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో కూడా అభివద్ధి పనులతో పాటు పారిశుద్ధ్య పనులు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో దొరబాబు, పంచాయతీ సెక్రటరీ ప్రసాద్, సిబ్బంది రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకూ యూరియా అందించాలి : సిపిఎం

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండల పరిధిలోని అయినంపూడి, బట్ల పెనుమర్రు, పెడసనగల్లు, కూచిపూడి, మొవ్వ,కాజ, కోసూరు, నిడుమోలు గ్రామాలలో రైతు సంఘం అధ్యక్షులు కోసూరు శివ నాగేంద్రం బృందం మంగళవారం



పర్యటించారు. గత కొద్ది రోజులుగా జిల్లాలో రైతులు, కౌలు రైతులు పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిడుమోలులో గంగా ఫర్టిలైజర్స్ వద్ద వ్యవసాయ అధికారులతో ఆయన మాట్లాడుతూ రైతు, కౌలు, చిన్న,సన్న కారు రైతులకు రాయితీపై యూరియా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు యూరియా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో మొవ్వ రైతు సంఘం నాయకులు మద్దుల బసవరావు, రైతు నాయకులు ఉప్పలపు వెంకటాద్రి, బత్తిన రామచంద్రరావు, కార్మిక నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఎరువుల సరఫరాలో ప్రభుత్వం విఫలం : వైసిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రైతులకు సకాలంలో ఎరువులు అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ వైసిపి నియోజకవర్గ ఇన్చార్జిలు పేర్ని కృష్ణమూర్తి, ఉప్పాల రాము, అవనిగడ్డ మాజీ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ విమర్శించారు. రైతులకు సమయానికి ఎరువులు అందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వైసీపీ ఆద్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించారు. తొలుత లక్ష్మీ టాకీస్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుంచి వందలాది మంది రైతులు కార్యకర్తలతో ర్యాలీగా ధర్నా చౌక్ వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



గుడివాడలో...

అనంతరం వైసీపీ నియోజక వర్గ ఇన్చార్జిలు మాట్లాడుతూ యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి, ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు కష్టాలు మొదలయ్యాయని ఆరోపించారు. అనంతరం వినతిపత్రం ఇచ్చేందుకు కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట, వాగ్వివాదం చోటుచేసుకుంది. చివరకు లోపలకి వెళ్లడానికి ఐదుగురికి అనుమతి ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం మచిలీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికాది కె.స్వాతికి వినతి పత్రం అందజేశారు. **గుడివాడ :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా ఎరువులు కోసం గంటల తరబడి క్యూ లైన్‌లో ఉంటున్నా ప్రభుత్వం ఎరువుల కొరత లేదని చెప్పడం దారుణమని వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషన్ అన్నారు. స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద వైసిపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శశిభూషన్ మాట్లాడుతూ ఎరువులు కోసం రైతులు ఇబ్బంది పడుతున్నా మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఏ మూలకు



మచిలీపట్నంలో వినతిపత్రం ఇస్తున్న వైసిపి నేతలు

వెళ్లినా రైతు సేవా కేంద్రాల్లో నో స్టాక్ బోర్డులే దర్శనమిస్తున్నాయన్నారు. పనులు మానుకుని రోజంతా తిండి తిప్పలు లేకుండా సొసైటీల ఎదుట పడిగాపులు కాస్తున్నా ఒక యూరియా కట్ట దొరకడం కష్టంగా మారిందన్నారు. అనంతరం ఆర్‌డివో కార్యాలయం ఏఓ బాలాజీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం జడ్పిటిసి అన్నవరపు ఎలిజిబెత్ రాణి, జడ్పిటిసి గోళ్ళ రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నందివాడ మండలం ఎంపిపి పెయ్యల ఆదాము, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు మట్ట జాన్‌విక్టర్, నాయకులు పెన్నేరు ప్రభాకర్‌రావు, పాలేటి చంటి, కందుల నాగరాజు, తోట నాగరాజు, కొడాలి శివ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతను నివారించాలి

కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణస్వామి

ప్రజాశక్తి-ఉంగుటూరు: యూరియా కొరతను నిలువరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణస్వామి డిమాండ్ చేశారు. మండలంలోని ఆత్కూరు, పొట్టిపాడు పెద్ద ఆవుటపల్లి తదితర సొసైటీలలో మంగళవారం యూరియా సరఫరా జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణస్వామి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 50 రోజులు గడుస్తుందని అయినప్పటికీ ఒక్క సారి కూడా యూరియా వేయని భూములు అత్యధికంగా ఉన్నాయని, అందుకే రైతులు రాత్రి పగలు తారతమ్యం లేకుండా ఎక్కడికి యూరియా వస్తే అక్కడికి పరుగులు తీస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వం అందరికీ యూరియా అందిస్తున్నామని భూటకపు మాటలు చెబుతుందన్నారు. సొసైటీ పరిధులతో సంబంధం లేకుండా ఎక్కడ యూరియా ఉన్నా ఎవరికి అవసరమైతే వారికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అజ్మీరా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రాధాకృష్ణకు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి: గణేష్ ప్రెస్ అధినేత వక్కలగడ్డ రాధాకృష్ణకు మంగళవారం తుది వీడ్కోలు పలికారు. రాధాకృష్ణ మృతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరిముల్లా, జిల్లా సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, చల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ప్రముఖులు సజ్జ చలపతిరావు, విశ్రాంత అధికారులు దాసి సీతారామరాజు, ఉప్పాల సాంబశివరావు, విశ్రాంత ఉపాధ్యాయులు అడపా గురవయ్య, అన్నపురెడ్డి శివరాం ప్రసాద్, టిడిపి నేతలు బుల్లా కిషోర్, దిరిశం వెంకట్రావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.



చెక్ బౌన్స్ కేసులో ఏడాది జైలు

ప్రజాశక్తి-గన్నవరం: చెక్ బౌన్స్ కేసులో ఓ వ్యక్తికి ఏడాది జైలు శిక్ష, పది వేల రూపాయలు జరిమానా విధిస్తూ మంగళవారం గన్నవరం కోర్ట్ స్పెషల్ మెజిస్ట్రేట్ జె.శైలజాదేవి తీర్పు చెప్పారు. ఉంగుటూరు మాజీ ఎంపీపీ, పెద్ద అవుటపల్లికి చెందిన గుదే ప్రకాష్ గన్నవరానికి చెందిన తేజ వద్ద 2021లో పది లక్షల రూపాయలు అప్పు తీసుకున్నాడు. అప్పు తీర్చమని అడగ్గా 2024లో ప్రకాష్ రూ.9 లక్షలకు చెక్కు ఇవ్వగా అది బౌన్స్ అయింది.

సబ్సిడీపై దాణా పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు: పెదమద్దాలిలో ఎస్సీకు చెందిన పాడి రైతులకు సబ్సిడీతో కూడిన పశువుల దాణా కట్టల పంపిణీ మంగళవారం జరిగింది.స్థానిక పశువైద్య కార్యాలయం వద్ద 24 మంది పాడి రైతులకు మొత్తం1.2 టన్నుల దాణాను గ్రామ సర్పంచ్ శాంత కుమారి తన చేతుల మీదుగా అందించారు. ఒక్కొక్క దానా కట్ట విలువ 1100 రూపాయలు కాగా 50 శాతం సబ్సిడీపై 550 రూపాయలకే ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు అందిస్తుందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల పశువైద్యాధికారి డి.సజన్ కుమార్, యంపీటీసీ కె.రాజ్యలక్ష్మి,బల్లిపర్రు సర్పంచ్ నిమ్మగడ్డ సుధాకర్,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ముదునూరు శివకష్ణ,నిమ్మకూరు పశువైద్యాధికారి యం.మౌర్య సత్యేందర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-అవనిగడ్డ: 2030 నాటికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి పంచాయతీ పురోగ అభివద్ధి సూచిక 2.0పై మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులకు అధికారులకు గ్రామ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు మంగళవారం ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో 2023ు-24 వ సంవత్సరానికి సంబంధించిన డేటా ఎంటర్ చేయడం గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. సంబంధిత లైన్ డిపార్ట్మెంట్‌లకు సంబంధించిన ప్రశ్నావళి తయారు చేయవలసిందిగా ఎంపీడీవో సూచించారు. రిసోర్స్ పర్సన్ మహేంద్ర ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, ఎంఈఓ ఏ పిచ్చయ్య, మెడికల్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

15న పని బంద్ చేద్దాం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

- లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిద్దాం!
- పోస్టర్ ఆవిష్కరణలో సిఐటియు నేతలు

ప్రజాశక్తి-విజయవాడ

న్యాయమైన భవన నిర్మాణ కార్మికుల డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 15న విజయవాడలోని రాష్ట్ర లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి యం బాబూరావు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ శ్రామిక భవనంలో నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల విస్తతస్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎ.వెంకటేశ్వరరావు, యం.బాబురావు మాట్లాడుతూ 1214 సర్కులర్ రద్దు చేసి, సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి 14 నెలలు పూర్తయినా, నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మీన వేషాలు లెక్కిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిద్ర ముత్తు వదిలి నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె.దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15న భవన నిర్మాణరంగంలో పనిచేసే కార్మికులందరూ విజయవాడ వస్తున్నారని, ఇప్పటికైనా భవ నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి బి.గోవిందు, ఉపాధ్యక్షులు వై.సత్యనారాయణ, కోశాధికారి ఎన్.రాము కమిటీ సభ్యులు పి.పోల్ నాయుడు,రణస్థలం సత్యనారాయణ,కె.పాపి నాయుడు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



సీతారాం ఏచూరికి నివాళి

విజయవాడ : విజయవాడ 9వ డివిజన్‌లోని పటమటలంక శాఖ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు మంగళవారం సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. తొలుత సీతారాం ఏచూరి చిత్ర పటానికి 9వ డివిజన్ శాఖ కార్యదర్శి శ్యామ్‌బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లౌకిక వాదానికి, రాజ్యాంగ పరిరక్షణకు, మత సామరస్యానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఆయన అడుగుజాడలు అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు విబి రాజు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పిల్లి నరసింహారావు, 9వ డివిజన్ నాయకులు కన్నా బాబ్జీ, లకనం ప్రసాద్, పి.మల్లికార్జున రావు, స్థానిక పెద్దలు పూర్ణ, పాల్గొన్నారు.

చెరువులు.. పల్లెల ప్రగతికి ఆధారాలు

కలెక్టర్ జి.లక్ష్మీశ



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

చెరువులు పల్లెల ప్రగతికి ఆధారాలని, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, భూగర్భ జలాల వృద్ధి, పర్యావరణ ప్రయోజనాలు, వ్యవసాయ ఉత్పాదకత – అన్నదాతల ఆదాయాల పెంపు వంటి బహుళ ప్రయోజనాలకు చెరువులు చిరునామా అని, ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్‌ఆర్‌ఆర్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్‌ఆర్‌ఆర్) పథకానికి సంబంధించి జిల్లా స్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగు, తాగు నీటి అవసరాలను తీర్చే చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా, ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేలా, భూగర్భ జలాల రీఛార్జ్ జరిగేలా, ప్రత్యేక పనులు చేపట్టాల్సిన అవసరముందన్నారు. నీటి వనరుల సుస్థిర నిర్వహణకు సామాజిక భాగస్వామ్యంతోపాటు స్వయం సమృద్ధి వ్యవస్థల మద్దతు అవసరమని తెలిపారు. ట్రిపుల్‌ఆర్ పథకం కింద తాజాగా మైలవరం, విజయవాడ రూరల్, రెడ్డిగూడెం మండలాల పరిధిలోని ఎనిమిది చెరువులు, నీటి వనరుల అభివృద్ధికి సంబంధించి రూ.14.19 కోట్లతో పనులను ప్రతిపాదించడం జరిగిందని.. తాజా సమావేశంలో నిపుణులు సూచించిన అంశాల మేరకు ట్రిపుల్ ఆర్ పథకం లక్ష్యాలు నెరవేరేలా డీపీఆర్‌లు ఉండేలా చూడాలన్నారు. చెరువు కట్టల పటిష్టీకరణ, సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటుతో పర్యాటకంగా కూడా అభివద్ధికి వీలుంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో ఇరిగేషన్ సర్కిల్ ఎస్‌ఈ ఆర్.మోహన్‌రావు, కమిటీ కన్వీనర్ పి.గంగయ్య, కేంద్ర జల సంఘం నుంచి నామినేట్ అయిన డీడీ కె.శంకర్, సైంటిఫిక్ ఆఫీసర్ టి.వెంకటగిరి, డ్వామా పీడీ ఎ.రాము, గ్రామీణ నీటి సరఫరా ఎస్‌ఈ ఎస్.విద్యాసాగర్, గ్రౌండ్ వాటర్ డీడీ ఎం.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బూడిద లోడింగ్ టెండర్లు రద్దు చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఎన్‌టిటిపిఎస్‌లో బూడిద లోడింగ్ టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లోకల్ బూడిద లారీ ఓనర్స్ ఆందోళనకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా మంగళవారం డాక్టర్ ఎన్టీటీపీఎస్ నిరంకుశ వైఖరి నిరసిస్తూ లోకల్ లారీ ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాలుష్య పీడిత గ్రామాలకు అన్యాయం చేస్తున్న డాక్టర్ ఎన్టీటీపీఎస్ యాజమాన్యం ఉచిత బూడిదను అమ్మకానికిపెట్టి స్థానికుల పొట్ట కొడుతుంతోందన్నారు. బూడిద టెండర్ నిర్వహణతో ఉపాధి కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. బూడిద రవాణాపై ఆధారపడి జీవనం సాగిస్తున్న స్థానిక లారీ డ్రైవర్‌లకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్‌టిటిపిఎస్‌లో బూడిద లోడింగ్ టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ టెండర్ ప్రక్రియ ఆపకపోతే పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. గత 20 సంవత్సరాలుగా ఎన్‌టిటిపిఎస్‌ను నమ్ముకొని లారీలు కొనుక్కొని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. లోకల్ లారీ యజమానులకు అన్యాయం జరిగితే సహించేది లేదని యూనియన్ నేతలు తేల్చి చెప్పారు.



సున్నా వడ్డీ రుణాలు మంజూరు చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

డ్వాక్రా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు మంజూరు చేయాలని ఐద్వా నేతలు డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 45వ డివిజన్ నూతన కమిటీని మంగళవారం ఏర్పాటైంది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఈ నెల 14న జరుగనున్న పశ్చిమ నగర ఐద్వా మహాసభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గంజాయి మత్తుపదార్థాల నివారణ చర్యలను చేపట్టాలని, కొండ ప్రాంత మురుగు కాల్వలు, మెట్లు రిపేర్లు చేయ్యాలని కార్పొరేషన్ అధికారులను కోరారు. లేబర్ కాలనీ ప్రాథమిక ఆసుపత్రిని అభివద్ధి చేయాలని, మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐద్వా 45వ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్ రవణమ్మ, అధ్యక్షురాలుగా కె రమా, కార్యదర్శిగా పి రుక్మిణితోపాటు ఎస్ మహాలక్ష్మి, సిహెచ్ రమణమ్మ, ఎస్ నరసమ్మ, వై దుర్గా ఎన్నికయ్యారు.



జోగి రమేష్ ర్యాలీ అడ్డగింత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నంలో మాజీ మంత్రి జోగి రమేష్‌ను పోలీసులు అడ్డుకున్నారు. అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొనేందుకు జోగి రమేష్ ఇబ్రహీంపట్నం నుంచి నందిగామ ఆర్‌డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ర్యాలీకి అనుమతిలేదంటూ ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద జోగి రమేష్‌ను, పార్టీ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గాంధీ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వైసిపి అండగా ఉంటుందని తెలిపారు.

అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలి



ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థలోని ఆయా విభాగాల ఉన్నతాధికారులు సమన్వయంతో పని చేయాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. విఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయా విభాగాల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరాభివృద్ధికి ఆయా విభాగాల ఉన్నతాధికారులందరూ దిగువ స్థాయి అధికారులు, ఉద్యోగులతో పని చేయించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు వర్క్స్ డివిజన్, ప్రాజెక్ట్స్ డివిజన్ సమన్వయం చేసుకొని పనుల్లో జాప్యం లేకుండా పని చేయాలన్నారు. కొండ ప్రాంతాలలో తాగునీటి సరఫరా సంతృప్తికరంగా లేదన్నారు, దానికి ఒక పరిష్కారాన్ని తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని మరుగుదొడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలన్నారు, ముఖ్య ప్రదేశాలలో మరుగుదొడ్ల తో పాటు స్నానపు గదులు కూడా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ ఆస్తులన్నిటిలో ఎటువంటి మరమ్మతులు ఉండరాదని, కళ్యాణ మండపాలు కమ్యూనిటీ హాళ్ళు, కర్మల భవనాలు, పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని అన్నారు. నగరంలో దోమలు లేకుండా నివారణ చర్యలు కచ్చితంగా తీసుకునేటట్టు చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్యం అధికారులను ఆదేశించారు. అనధికార బ్యానర్లు ఎక్కడ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగాన్ని ఆదేశించారు. నగరంలో నూతన పార్కులను అభివద్ధి చేయాలని ఉద్యానవన విభాగం ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, జోనల్ కమిషనర్లు కె.ప్రభుదాస్, కె షమీ, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి.వెంకటనారాయణ, ఎగ్జామినర్ అఫ్ ఎకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందిగామ: భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15న చేపట్టే రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు షేక్ హసేన్ కోరారు. నందిగామ సిఐటియు కార్యాలయంలో మంగళవారం ముట్టడి పోస్టర్‌ను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హస్సేన్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పని చేయించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులంతా పని బంద్ చేసి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మునాఫ్, షేక్ నాగుల్ మీరా, షేక్ గౌస్, షేక్ మునీర్ పాల్గొన్నారు.

యూరియా లభ్యతపై రైతులకు అవగాహన : కలెక్టర్



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో అవుట్ రీచ్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి ముమ్మరంగా తిరిగి యూరియా లభ్యత పైన రైతులందరికీ అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి యూరియా సరఫరా, లభ్యతపై రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా సరఫరా, పంపిణీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి చాలా తీవ్రంగా పరిగణిస్తూ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి యూరియా సరఫరా నిరంతరం జరుగుతుందని, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని అవగాహన కలిగించే ఔట్రీచ్ కార్యక్రమం సజావుగా జరగాలన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు,మండల వ్యవసాయ అధికారులు నాయకత్వం వహించి ఈ ఔట్రీచ్ కార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఏపీ ఏఐఎంఎస్ యాప్ లో లాగిన్ అయి ప్రతి గంటకు ఒకసారి నివేదిక పంపించాలన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో గత సంవత్సరం, ఈ సంవత్సరం మే నెల నుండి ఇప్పటివరకు యూరియా సరఫరా, పంపిణీ వివరాలను వెంటనే నిర్ణీత నమూనాలో అందజేయాలని, యూరియా కొనుగోలు చేసిన రైతుల వివరాలను అందజేయాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మచిలీపట్నం గుడివాడ ఉయ్యూరు ఆర్డిఓ లు స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బి.ఎస్ హేల షారోన్, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, డిసిఓ చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఏడీలు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దారులు, పోలీస్ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



'మానవత' కార్యాలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మొవ్వ: కూచిపూడి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ కేటాయించిన స్థలంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, కొండవీటి అమరబాలేశ్వరరావు దంపతులు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కృష్ణాజిల్లా సెంట్రల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర కన్వీనర్ మారుబోయినకోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు పసుమర్తి శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ పిట్టు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తాళ్లూరి మోహన్ కుమార్, డైరెక్టర్లు డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, పాగోలు రమేష్ బాబు, కంచర్ల మంత్రయ్య, కాటూరి శ్రీకాంత్, రాజులపాటి రాఘవరావు, వెంపటి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

సీజనల్ హాస్టళ్ల నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణా జిల్లాలోని తొమ్మిది మండలాలలో సీజనల్ హాస్టళ్ల నిర్వహించడానికి అనుబంధ శాఖలైన ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, స్వయం సహాయక సంఘాలు, రిజిష్టర్ కాబడిన స్వచ్ఛంధ సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఆర్.కుముదినిసింగ్ తెలిపారు. మొత్తం 43 సీజనల్ హాస్టళ్లు మంజూరు చేయబడ్డాయని వీటిని నిర్వహించడానికి దరఖాస్తు చేయాలన్నారు. మచిలీపట్నం సమగ్ర శిక్షా వారి కార్యాలయంలో ఈ నెల 12వ తేదీలోపు దరఖాస్తు సమర్పించాలన్నారు. వివరాలకు 8106653305 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

29న డాక్ అదాలత్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్టణం పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఈ నెల 29న డాక్ అదాలత్ నిర్వహించబడునని మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు తెలిపారు.త ాపాలా సేవలు పొందుటలో ఏమైనా ఫిర్యాదులు ఉంటే ఉదయం 11 గంటలకు మచిలీపట్టణం పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఫిర్యాదులు లేఖ ద్వారా ఈ నెల 27వ తేదీలోపు పంపాలన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం



ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: భవన నిర్మాణ కార్మికులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సంక్షేమ బోర్డు పునరుద్ధరణపై ప్రభుత్వం కాలయాపన చేస్తుందని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల నుంచి ఎమ్మెల్యేలను మంత్రులను కార్మికులు కలిసి మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడం లేదన్నారు. మంగళవారం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాలరావు మాట్లాడుతూ 2009లో మొదలైన సంక్షేమ బోర్డు 2020లో వైసీపీ ప్రభుత్వం మెమో నెంబర్ 1214 తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మికులకు అందుతున్న సంక్షేమ పథకాలు ఆపేసిందన్నారు. ఈ నెల 15న తలపెట్టిన రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నాకు జిల్లా నుంచి భవన నిర్మాణ కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మచిలీపట్నం సిఐటీయూ కన్వీనర్ చిరువోలు జయరావు, జిల్లా అధ్యక్షులు కళ్లం వెంకటేశ్వరరావు, కోశాధికారి వేము పెదబాబు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల పాట్లు

ప్రజాశక్తి-నందివాడ: యూరియా కోసం అన్నదాతలకు ఎదురుచూపులు తప్పడం లేదు. రైతులు యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారు. సొసైటీలు, సహకార భవనాల వద్ద పడిగాపులు పడుతున్నారు. మంగళవారం జనార్ధనపురం (జొన్నపాడు) గ్రామంలో యూరియా కోసం బారులు తీరారు. రైతులు వేకువజాము నుంచే క్యూలైన్‌లో ఉండి పడిగాపులు కాశారు. రైతుల క్యూ ఎక్కువ కావడంతో ఒకరినొకరు తోసుకుంటూ ఇబ్బంది పడ్డారు. చాలీచాలని యూరియా కూడా సరైన సమయానికి ఇచ్చే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని రైతులు విమర్శించారు. ఉదయాన్నే పనులు మానుకుని వస్తే ఇచ్చే రెండు బస్తాలకు అనేక షరతులు పెడుతున్నారని రైతులు వాపోయారు. రైతులను కూటమి ప్రభుత్వం నానా ఇబ్బందులు పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా పలుకుబడి ఉన్న రైతులకు సిబ్బంది ప్రాధాన్యత ఇస్తున్నారని, సామాన్య రైతులు క్యూ లైన్‌లలో ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా ఇచ్చిన వారికే మళ్లీ మళ్లీ ఇస్తున్నారని సంబంధిత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో యూరియా, డీఏపీ ఎరువులు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

యురియా అక్రమ రవాణాపై చర్యలు : ఎస్పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో అనధికారంగా యూరియాను నిలువ చేసినా , అక్రమ రవాణాకి పాల్పడినా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో అవాస్తవ ప్రచారం చేసినా, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు మంగళవారం విడుదల చేసిన ప్రకటన ద్వారా హెచ్చరించారు. కష్ణా జిల్లాలో యూరియా సరఫరా నిరంతరాయంగా, ఎటువంటి అంతరాయం లేకుండా జరుగుతోందని ఇప్పటివరకు 3,180 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు. మంగళవారం మరో 1,381 మెట్రిక్ టన్నులు జిల్లాకు వస్తుందని, ఇంకా 1,200 మెట్రిక్ టన్నులు జిల్లాకు అలాట్మెంట్ చేయబడిందన్నారు. అలాగే, వచ్చే పది రోజుల్లో మరో 8 వేల మెట్రిక్ టన్నుల వరకు యూరియా సరఫరా చేయనున్నట్లు అధికారులు తెలిపారు. యూరియా సరఫరా గురించి రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని. వారి అవసరాలకు తగినట్టు టోకెన్ విధానం ద్వారా సరఫరా కొనసాగుతోందన్నారు. అర్హత ప్రకారం ప్రతి రైతుకూ సరైన పరిమాణంలో యూరియా అందించేందుకు చర్యలు తీసుకోబడుతున్నయన్నారు. అక్రమ నిల్వలు, రవాణాపై ఎటువంటి సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలన్నారు.

భూమి ఆన్‌లైన్ చేయాలని నిరసన

ప్రజాశక్తి-ఉంగుటూరు: గత నాలుగున్నర దశాబ్దాల క్రితం పేదలకు ఇచ్చిన భూమిని ఆన్‌లైన్ చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణస్వామి డిమాండ్ చేశారు. మండలంలోని ఎలుకపాడు గ్రామంలో 1979-1980 కాలంలో గ్రామంలో ఉన్న పేదలకు 12.50 ఎకరాల



భూమిని వంద మంది ఎస్సీ, బిసి కులాల పేదలకు బి ఫారం పట్టాలను పంపిణీ చేశారు. ఆ భూమిలో కొంతమందికి పాస్ పుస్తకాలు మంజూరు చేశారు. మిగిలిన వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి ఆన్‌లైన్ చేయాలని కోరుతూ మంగళవారం ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ సిఫారసులకు అనుగుణంగా ఆర్డీవో విచారణ చేసి తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. నేటికీ సమస్యను తాత్సారం చేస్తూ బాధితులను అవస్థలకు గురిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అజ్మీరా వెంకటేశ్వరావు, బాధితులు పి యాకోబు, ఎం ఇమ్మానుయేలు, పి సుగుణరావు, సరోజిని మరియమ్మ, దేవమాత, సుబ్బమ్మ, మణి, మేరీగ్రేస్, వజ్ర కుమారి తదితరులు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు చేయూత

ప్రజాశక్తి-గన్నవరం: సూరంపల్లికి చెందిన పేద విద్యార్థినిలు షేక్ షర్మిలకు రూ.5 వేలు, శిలారపు వైష్ణవికి రూ.2 వేలు ఆర్థిక సహాయం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం కార్యాలయంలో అందజేసారు. నిరుపేదలైన షేక్ బాషా భార్య షేక్ రిజ్వానా కుటుంబానికి మూడు వేల విలువైన నిత్యవసర సరుకుల కిట్టు అందచేసారు. ఎల్ఐసి ఏజెంట్, మానవత సభ్యులు సత్యప్రసాద్ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ చైర్మన్ మడుపల్లి బాలకృష్ణమూర్తి, కన్వీనర్ కర్రా వరప్రసాద్, అధ్యక్షుడు వీసం ప్రసాదరావు, కార్యదర్శి వివి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు

కోతుల బారి నుండి కాపాడండి

ప్రజాశక్తి-మోపిదేవి: కోతుల బారి నుండి కాపాడాలని సిపిఎం నాయకులు మేరకనపల్లి సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. కోతులు ఇళ్లలోకి చొరబడుతున్నాయని, పిల్లలు, పెద్దలపై దాడులు చేస్తున్నాయని తెలిపారు. కోతుల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిరువెళ్ల రాజశేఖర్, పులివర్తి నాగమల్లి పాల్గొన్నారు.

రేపు టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్ టోర్నీకి ఎంపికలు

ప్రజాశక్తి-గూడూరు: ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఉమ్మడి కృష్ణాజిల్లాకు సంబంధించిన టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ 11వ తేదీన అండర్ 14, 17 (బాలుర, బాలికల) విభాగంలో విజయవాడ ఐజిఎంసి స్టేడియంలో కృష్ణాజిల్లా కార్యదర్శులు మత్తి అరుణ, గంపా రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు తమతో పాటు 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన స్టడీ సర్టిఫికెట్, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-మొవ్వ: ప్రతి గ్రామాన్ని పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గల గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దానికి అందరూ సహకరించాలని ఎంపీడీవో దయాల సుహాసిని సూచించారు. మొవ్వ ఎంపీడీవో కార్యాలయ సభ మందిరంలో మంగళవారం గ్రామపంచాయతీ ప్రణాళికల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుపరిపాలన కలిగిన గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుకోవటానికి సమన్వయంతో కృషి సల్పాల్సిన ఆవశ్యకత ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, ప్రభుకుమార్ పాల్గొన్నారు.

నరేష్‌కు పరామర్శ

ప్రజాశక్తి-పామర్రు: జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ స్వీట్ షాప్ సోమవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. ఈ ఘటనలో 5 లక్షల రూపాయల విలువైన సామాగ్రి కాలిపోగా దెబ్బతిన్న బిల్డింగ్ విలువ మరో ఐదు లక్షలు ఉంటుందని స్థానికులు తెలిపారు. మంగళవారం తాడిశెట్టి నరేష్‌ను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, కృష్ణాజిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు బి.రామకృష్ణ పరామర్శించారు.

సెక్యూరిటీ టెస్టింగ్‌పై శిక్షణ

ప్రజాశక్తి-ఉంగుటూరు: హ్యాండ్స్ ఆన్ టెక్నిక్స్ ఫర్ ఎథికల్ హ్యాకింగ్ అండ్ సెక్యూరిటీ టెస్టింగ్ పై ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వారి సహకారంతో గెస్ట్ లెక్చరర్లగా నిర్వహించబడ్డాయి అని ఎపి ఎస్ఆర్ఎం ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ సత్యకృష్ణ, డాక్టర్ ఈ భాస్కర్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు విలువైన జ్ఞానం మరియు ప్రాక్టికల్ అనుభవాన్ని కలిగి ఉండాలని, అప్పుడే లక్ష్యాన్ని సాధించగలుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐ విభాగం అధిపతి డాక్టర్ వి సత్య శ్రీ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికెఎస్ వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసం 'అన్నదాత పోరు'

- యూరియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని నందిగామలో వైసిపి ఆందోళన
- ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి- నందిగామ : యూరియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి రైతులకు సరిపడ యూరియా అందించాలని వైసిపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు తోడుగా "అన్నదాత పోరు" కార్యక్రమం మంగళవారం నందిగామలో వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరావు, విజయవాడ సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, తిరువూరు ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఏలూరి శివాజీ, రైతు విభాగం నాయకులు నిరసన తెలిపారు. ముందుగా వైసీపీకార్యాలయం నుండి ర్యాలీగా ఆర్‌డిఒ కార్యాలయానికి వెళ్లి ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. ర్యాలీకి అనుమతులు లేవంటూ పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. దీంతో గాంధీ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దేవినేని దేవినేని అవినాష్ మాట్లాడుతూ రైతుల విషయంలో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రైతు సమస్యలు పరిష్కరించకుండా రైతుల తరపున పోరాడే వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. మొండితోక జగన్మోహన్‌రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో మద్యం కొరత లేదుగానీ.. విత్తనాలు, ఎరువులు, యూరియా కొరత అధికంగా ఉందని విమర్శించారు. రైతులకు అందించాల్సిన యూరియాను బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతుంటే ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఎరువుల కోసం రైతులు క్యూ లైన్‌లో నిలబడే పరిస్థితి వచ్చిందని, యూరియా దొరక్క అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందిచామని, పంట నష్టం నమోదులో ఇన్‌ఫుట్ సబ్సిడీలను కూడా సకాలంలో అందించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడంలేదని తెలిపారు. నందిగామలో ఎరువుల కొరత లేదని ఆర్‌డిఒ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎరువుల కొరత లేకుంటే రైతులు పిఎసిఎస్‌ల వద్ద ఎందుకు పడిగాపులు కాస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే యూరియా బ్లాక్ మార్కెట్లో నియంత్రించి రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట వైసీపీ నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, ఇంటూరి చిన్న, మాజీ జడిపి చైర్మన్ నల్లగట్ల సుదారాణి, పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు



యూరియా పంపిణీలో ప్రభుత్వం విఫలం

- రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరెడ్డి, ఆంజనేయులు

ప్రజాశక్తి-మైలవరం : రైతులకు సకాలంలో యూరియాను అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటరెడ్డి, పివి ఆంజనేయులు ఆరోపించారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు ప్రణాళిక లేకుండా ఎరువులను రైతులకు సకాలంలో సరఫరా చేయటంలో విఫలమైందని, కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు ఎరువులను బ్లాక్ చేసి అమ్ముతున్నారని, బ్లాక్ మార్కెట్లో రైతులు ఎక్కువ ధరలు పెట్టి కొనలేక సకాలంలో ఎరువులు పంటలకు వేయలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఎరువుల కోసం రైతులు ఆర్.బి.కెలు, సొసైటీల వద్ద రైతులు పడిగాపులు పడుతున్నారని తెలిపారు. యూరియాను బ్లాక్ చేసి దాని స్థానంలో నానో యూరియాను వాడాలని రైతులను మభ్యపెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్ది రెడ్డి మాధవరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు వజ్రాల ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఆళ్ళ అమ్మిరెడ్డి, సాంబారు వెంకటేశ్వర్లు , వజ్రాల వెంకటరెడ్డి, బి సురేష్, ప్రసాద్, రావుల సుబ్బారావు, పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-చందర్లపాడు

రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీటీసీ, సొసైటీ బ్యాంకు చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ అన్నారు. పశు వైద్యుడు ప్రదీప్ చంద్ర ఆధ్వర్యంలో కోనాయపాలెం సచివాలయంలో రైతు సదస్సు మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వాసిరెడ్డి ప్రసాద్, జెడిఏ హనుమంతరావు, ఏవో రమేష్, ఏడి వెంగళరావు హాజరయ్యారు. పశుగ్రాస 75 శాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులను రాజుగా చూడాలనే ఉద్దేశంతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



15న లేబర్ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-విస్సన్నపేట : ఈ నెల 15న విజయవాడలోని లేబర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అప్పారావు, గోవింద్, సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు విస్సన్నపేట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15న జరగబోయే ముట్టడి కార్యక్రమంలో భవనిర్మాణ కార్మికులందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు, ప్రధాన కార్యదర్శి పోతురాజు, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి కమిషన్ చైర్మన్ కొత్తపల్లికి సన్మానం

ప్రజాశక్తి - తిరువూరు



ఎస్‌సి కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ దంపతులను తిరువూరు మండలం చెవుటూరులోని శ్రీవాణి ఇంజనీరింగ్ కళాశాల అధినేత కొల్లి రవికుమార్ సోమవారం రాత్రి ఘనంగా సత్కరించి సన్మానించారు. టిడిపి మండల అధ్యక్షులు దుబ్బాకు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో వక్తలు మాట్లాడుతూ.. గానుగుపాడు గ్రామానికి చెందిన జవహర్ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నతవంతులుగా తీర్చిదిద్దుతూ ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేసి ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. 2014లో కొవ్వూరు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా రాష్ట్రానికే కాకుండా తిరువూరు నియోజకవర్గానికి కూడా అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న జవహార్‌కు ఎస్‌సి కమిషన్ చైర్మన్ పదవి ఇవ్వటం చాలా సంతోషంగా ఉందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు చెరుకూరి రాజేశ్వరరావు, తాళ్లూరి రామారావు, డాక్టర్ జయసింహ, దొడ్డ లక్ష్మణరావు, బొద్దుకోళ్ల ప్రేమరాజు, సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లి, ఈలప్రోలు రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని తెలిపారు. నానో యూరియా ఉపయోగాల గురించి వివరించారు. రైతులు అవసరమైనంత వరకు మాత్రమే యూరియాను వాడాలని తెలిపారు. రైతులందరూ ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-వత్సవాయి

పెనుగంచిప్రోలు గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ చెకప్, ఆర్థోపెడిక్, కంటి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి సతీష్, సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు వేగినేటి గోపాలకృష్ణమూర్తి, పెనుగంచిప్రోలు నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని పోచంపల్లి గ్రామంలో మంగళవారం పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో బాలకృష్ణ, జగ్గయ్యపేట వ్యవసాయ సంచాలకులు సి భవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదు ఎరువులు మాత్రమే వాడాలని తెలిపారు. మండలంలో ప్రస్తుతం ఎక్కడ కూడా యూరియా కొరత లేదని తెలిపారు. ఇప్పటి వరకు సబ్ డివిజన్ పరిధిలో మూడు మండలాలకు 3039 మెట్రిక్ టన్నుల యూరియాను 22 సొసైటీలు, 31 ప్రైవేట్ షాపుల ద్వారా రైతులకు అందజేయడం జరిగిందని, మరొక 500 మెట్రిక్ టన్నుల వరకు యూరియా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులందరికీ ఎరువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

భయం భయంగా.. ప్రయాణం

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు మండలంలోని కోకిలంపాడు గ్రామం మీదగా రాకపోకలు సాగించాలంటే స్థానిక ప్రజలు జంకుతున్నారు. గోతులు పడిన అర్‌అండ్‌బి రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. నియోజకవర్గ కేంద్రమైన తిరువూరు పట్టణానికి సమీపంలోని గ్రామాలతోపాటు పాటు తెలంగాణ రాష్ట్రం వేంసూరు, కుంచపర్తి, అడ్డసర్లపాడు, రామన్నపాలెం, సొబ్బాయిగూడెం గ్రామాల ప్రజలు కోకిలంపాడు గ్రామంలోని ప్రధాన రహదారి మీదుగా రాకపోకలు కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు వందలాది ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, స్కూల్ బస్సులు ఈ రహదారిపై నుండే రాకపోకలు సాగిస్తుంటాయి. నిత్యం రద్దీగా ఉండే రహదారి తిరువూరు బైపాస్ నుండి తెలంగాణ సరిహద్దు గ్రామాల వరకు అడుగడుగునా పెద్ద పెద్ద గోతులతో ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇటీవల కురిసన వర్షాలకు రోడ్లపై ఉన్న గోతుల్లో చేరిన నీరు చిన్న చిన్న నీటి కుంటలను తలపిస్తున్నాయి. గొయ్యి ఎక్కడ ఉందో తెలియక ద్విచక్రవాహనదారులు నీటి గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారు. వర్షంలేని సమయంలో గోతులు పూడ్చమని సంబంధిత అధికారులను స్థానిక ప్రజలు



కోరుతున్నా పట్టించుకోవడంలేదు. తిరువూరు సబ్ డివిజన్ కార్యాలయంలో డీఈఈ అందుబాటులో ఉండటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువులలో చేపల పెంపకానికి గ్రామంలోని కొంత మంది నాయకులు అక్రమంగా ప్రైవేటు వేలం పాట నిర్వహించి లక్షలాది రూపాయల సొమ్మును ప్రభుత్వానికి దక్కనీయకుండా కాజేస్తున్నారే గానీ దానిలో రూ.50 వేలు అయినా ఖర్చు చేసి రోడ్డుపై ఉన్న గోతులను పూడ్చటంలేదని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఇబ్బందులను ప్రభుత్వం గమనించి రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులతో పాటు వాహనదారులు కోరుతున్నారు.

తాగునీటి కోసం రాస్తారోకో



తాగునీటి కోసం రాస్తారోకో నిర్వహిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-పామర్రు: గత కొన్నిరోజులుగా తాగునీరు సరఫరా లేక అల్లడిపోతున్నామని, అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవటంలేదని పామర్రు మండలం కొమరవోలు పంచాయతీ పరిధిలోని గాంధీ ఆశ్రమం ప్రాంత వాసులు మంగళవారం మండుటెండలో గుడివాడ-పామర్రు జాతీయ రహదారి పై గాంధీ ఆశ్రమం వద్ద బైటాయించి గంటకు పైగా రాస్తారోకో నిర్వహించారు. దీంతో జాతీయరహదారిపై వాహనాలు నిలిచిపోయాయి.సమాచారం అందుకున్న ట్రైనీ ఎస్ఐ సత్య కళ తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకురాగా ఆమె ఘటనా స్థలానికి వెళ్లారు. గత పది రోజులుగా స్థానికంగా ఉన్న వాటర్ ట్యాంకు మోటారు పనిచేయడంలేదని ఈ కారణంగా గ్రామంలో నీటి సరఫరా నిలిచిపోయిందని గ్రామస్తులు తెలిపారు. అప్పుడప్పుడు ట్రాక్టర్ ట్యాంకు ద్వారా నీటి సరఫరా చేస్తున్న అవి అవసరాలకు సరిపోవడం లేదన్నారు.గత మూడు రోజులుగా ట్రాక్టర్ ట్యాంక్ కూడా గ్రామానికి రావడం లేదని దీంతో త్రాగటానికి కూడా గుక్కెడు నీరు దొరకటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో జ్యోతి గ్రామ కార్యదర్శితో చర్చించి చెడిపోయిన మోటార్ స్థానంలో కొత్త మోటర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వటంతో గ్రామస్తులు రాస్తారోకో విరమించారు.

లోఓల్టేజీ సమస్యకు మోక్షం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: పెడన పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ, కట్లపల్లి, కానూరు వీవర్స్ కాలనీ, మెట్ల జోగానందరావు కాలనీ, ఎన్టీఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో లోవోల్టేజ్, రూరల్ ఫీడర్ నుండి అర్బన్ ఫీడర్‌లోకి మార్చడానికి కొత్త లైన్ల ఏర్పాటు పనులను పూర్తి చేసి మంగళవారం పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెడనలోని తోటమాల ప్రాంత విద్యుత్తు వినియోగదారులు రెండు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యకు మోక్షం కలిగించిందని తెలిపారు.

శరత్‌బాబుకు త్రిపురనేని పురస్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలోని ఆంగ్ల మాధ్యమం అధ్యాపకుడు కొడాలి శరత్‌బాబుకు త్రిపురనేని గోపీచంద్ సాహితీ స్ఫూర్తి పురస్కారం లభించింది. ఈ విషయాన్ని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ మంగళవారం విలేకరులకు తెలిపారు. త్రిపురనేని గోపీచంద్ జయంతిని పురస్కరించుకుని శరత్‌బాబుకు త్రిపురనేని పురస్కారాన్ని గుడివాడలో సోమవారం ముఖ్య అతిథి గుడ్లవల్లేరు ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎన్.ఎస్.ఎస్.వి.రామాంజనేయులు, హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి చేతుల మీదుగా అందించారన్నారు.

శ్రీరామమూర్తికి సత్కారం

ప్రజాశక్తి-మోపిదేవి: 78 సంవత్సరాల వయసులో తన కుమార్తెకు కిడ్నీ దానం చేసి ఆమెకు పునర్జన్మ ఇచ్చిన రిటైర్డ్ టీచర్ పిఆర్‌టియు మాజీ రాష్ట్ర నేత అడవి శ్రీరామమూర్తి పలువురికి స్ఫూర్తిగా నిలిచారని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్‌బాబు పేర్కొన్నారు .పెదప్రోలుకు చెందిన శ్రీరామమూర్తి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న తన కుమార్తెకు రెండు కిడ్నీలు విఫలమైై కిడ్నీ మార్పిడి చేయాల్సి రావడంతో ఆమెకు తన కిడ్నీని దానం చేసి ఆమెకు పునర్జన్మ ఇచ్చారు. మంగళవారం సురేష్‌బాబు పెదప్రోలులోని శ్రీరామమూర్తి నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనను శాలువా, పూలదండతో సత్కరించారు.

సిమెంటు బల్లలు ఏర్పాటు

ప్రజాశక్తి-అవనిగడ్డ: శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు తాతయ్య అమ్మమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం పూషడపువారిపాలెం గ్రామంలో సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్యామ్ కృష్ణ, మత్తి రామారావు, దిట్టకవి తిరువెంగళ బాబు, పూషడపు బుద్ధయ్య, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



యుటిఎఫ్ 'రణభేరి'ని విజయవంతం చేయాలి


ప్రజాశక్తి-అవనిగడ్డ: విద్యారంగ, ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 15వ తేదీన జరిగే ప్రచార రణభేరి బైక్ జాతాను జిల్లాలో జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కనకారావు పిలుపునిచ్చారు. మంగళవారం అవనిగడ్డ యూటీఎఫ్ కార్యాలయంలో ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన బోధ నేతర సమస్యలు తీరలేదని ఇంకా నానాటికి పెరుగుతున్నాయని కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలల కాలం గడిచిన ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిల పెండింగ్ అలాగే పేరుకుపోయి ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ బైక్ ర్యాలీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 15వ తేదీన కష్ణాజిల్లా గన్నవరం నుండి ప్రారంభమయ్యే యుటిఎఫ్ ప్రచార రణభేరి బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్లు కరపత్రాలను కనకారావు జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజశేఖర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జీవేంద్రరావు, సింహాద్రి శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు పివి ఆంజనేయులు, నాగాయలంక మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు టి శ్రీను బాబు, బి సాంబశివరావు, మోపిదేవి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ స్వామి, కోడూరు మండల అధ్యక్షులు కొండవీటి అశోక్, ఎస్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

దుర్గమ్మ సన్నిధిలో హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ సతీసమేతంగా మంగళవారం శ్రీ కనకదుర్గ మ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఏఈఓ ఎన్ రమేష్‌బాబు వారికి ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో పండితులచే వేద స్వస్తి అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ కుటుంబ సభ్యులకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.



లక్ష కోట్ల రుణాలే లక్ష్యం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఉజ్జీవన్ ఎస్ఎఫ్బీ) 2030 ఆర్థిక సంవత్సరం నాటికి స్థూలంగా రూ. లక్ష కోట్ల రుణాల (జీఎల్బీ) లోన్ బుక్ సాధించే దిశగా వ్యూహాత్మక మార్గదర్శ ప్రణాళికను రూపొందించుకుందని బ్యాంకు ఇంచార్జి ఎస్.సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2017లో స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్గా కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుంచి సాధించిన పురోగతి ఇందుకు దన్నుగా నిలవనుందని అన్నారు. లయబిలిటీ ఫ్రాంచైజీని స్థిరంగా విస్తరించడం, అసెట్ ప్రోడక్టుల శ్రేణి విస్తృతిని మరింత పెంచుకోవడం, నిలకడగా అధిక లాభదాయకతను సాధించేలా వ్యయ నియంత్రణ చర్యలతో కార్యకలాపాలు సాగిస్తుండటం వంటి అంశాలు బ్యాంకు వృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో యోక్షిత ప్రతిభ

ప్రజాశక్తి-బంటుమిల్లి: ప్రకాశం జిల్లి ఉప్పుగుండూరు ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో సిలంబం అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి సిలంబం పోటీల్లో కొమ్మారెడ్డి పాఠశాల విద్యార్థిని పి.యోక్షిత (6 వ తరగతి) అత్యుత్తమ ప్రదర్శన కనబరచి 14 సంవత్సరాల విభాగంలో ప్రథమ స్థానం సాధించింది. ఈ పోటీలలో వివిధ జిల్లాల నుండి సుమారు 100 మంది పైన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థినిని స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ, కరస్పాండెంట్ శోభ, యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరిణి అభినందించారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గంలోని నలుగురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ఓసీలు చెక్కులను రోగుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎల్ఓసీలు, చెక్కులను కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యంతో కలిసి యార్లగడ్డ అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లా ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.


14న ఆటిజం బాలల కోసం ఉచిత శిబిరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఆటిజం గర్భం నుంచే మొదలవుతుందని పిల్లల జీవితంలోకి ప్రవేశించకముందే దాన్ని అడ్డుకోవాలి అని రెస్‌ఫైన్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి అన్నారు. నగరంలోని ఓ హోటల్ నందు. మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటిస్టిక్ పిల్లల గట్-బ్రెయిన్ సమస్యలను పరిష్కరించేందుకు ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ థెరపీని అందిస్తున్న తొలి కేంద్రంగా రెస్‌ఫైన్ ఇన్‌స్టిట్యూట్ గుర్తింపు పొందింది. అని అన్నారు ఈ విప్లవాత్మక చికిత్సపై అవగాహన కల్పించేందుకు, ఆటిజం, గట్ సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు సహాయం చేసేందుకు, సెప్టెంబర్ 14న విజయవాడ సీతారాంపురంలోని ఐకాన్ పబ్లిక్ స్కూల్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గట్-బ్రెయిన్ అక్షంలో లోపాలు ఆటిజం లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయని, వాటిని అధిగమించడానికి థెరపీ ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు ఐసిఎంఆర్ ఆమోదించిన పరిశోధనలో ఈ చికిత్స మెరుగైన ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. "ఆటిజం-రహిత తరం కోసం టాక్సిన్-రహిత గర్భధారణ అవసరం" అని ఆయన పిలుపునిచ్చారు. రిజిస్ట్రేషన్ కోసం 91000 65552 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.



ప్రభుత్వాసుపత్రిలో రొమ్ము కేన్సర్‌కు చికిత్స

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో రొమ్ము క్యాన్సర్ రోగికి అరుదైన శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేసినట్టు జిల్లా సర్వ జన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆశలత తెలియజేశారు. మచిలీపట్నంలో మొట్టమొదటగా విజయవంతంగా నిర్వహించిన శస్త్ర చికిత్సలో వైద్యులు సీనియర్స్ సర్జన్స్ డాక్టర్ భరత్ సింగ్ నాయక్, డాక్టర్ ఎస్ ఎస్ ఎన్ మౌనిక, ఇద్దరు జూనియర్ సర్జన్స్ డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ ఇందిర బృందం పాల్గొన్నారు. రోగికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి న అనంతరం మంగళవారం డిశ్చార్జ్ చేశారు.



చిన్నారికి శస్త్రచికిత్స విజయవంతం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలోని ఇఎన్‌టి విభాగంలో అత్యుత్తమ వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆశలత స్పష్టం చేశారు. మంగళవారం రేష్మ అనే చిన్నారికి ఇఎన్‌టి విభాగంలో శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసినట్టు చెప్పారు. ఈ విభాగంలో అన్ని రకాల ఇఎన్‌టి సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

బాబావలి మృతికి సిఐటియు సంతాపం

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పూర్వపు అధ్యక్షులు బాబావలి అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజనాల సురేష్, కేవీ గోపాలరావు, కోశాధికారి వేము పెదబాబు తెలిపారు. బాబావలి భౌతికకాయానికి మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. గూడూరు మండలం సిఐటియు కార్యదర్శి మస్తాన్ బాష, నాయకులు బొర్ర ప్రసాదు, బొర్రా మధు సంతాపం తెలిపారు.



త్రిపురనేని గోపీచంద్ జయంతి

ప్రజాశక్తి-గుడివాడ: సామాజిక సమస్యల ఇతివృత్తమే గోపీచంద్ రచనలు అని గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కళాశాల ఎగ్జిక్యూటివ్ మెంటర్ రామాంజనేయులు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ వేదికలో తెలుగు భాష వికాస సమితి ఆధ్వర్యంలో త్రిపురనేని గోపీచంద్ జయంతి సభను నిర్వహించారు. ఈ జయంతి సభలో పలువురు సాహితీవేత్తలు గోపీచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొడాలి సోమసుందర్‌రావు, సమితి సమన్వయకర్త డి.ఆర్.బి ప్రసాద్, వాసవి జాగతి అధ్యక్షుడు ప్రసాద్, మహిళా నాయకురాలు ఎన్.విజయలక్ష్మి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్, ఏఏఎన్ఎం డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, మోకా మాధవరావు, మోహన్‌బాబు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గుర్రపు స్వారీ విన్యాసాలు

ప్రజాశక్తి-గన్నవరం: స్థానిక ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాలలో ఎన్‌సిసి వార్షిక శిక్షణ శిబిరంలో మంగళవారం నిర్వహించిన గుర్రపు స్వారీ విన్యాసాలు అక్కట్టుకున్నాయి. తొలుత ఆక్టోపస్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర పోలీసులు డాగ్ షో నిర్వహించారు. సాయంత్రం ఎన్‌సిసి క్యాడెట్లచే గుర్రపు స్వారీ విన్యాసాలు జరిపారు. గుర్రాలతో వివిధ రకాల జంపింగ్‌లు చేస్తూ అబ్బురపరిచారు. అనంతరం హార్స్ షోలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్యాడెట్లకు ఎన్‌సిసి కమాండెంట్ కల్నల్ శ్రీవాస్తవ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. డిప్యూటీ కమాండెంట్ తీర్థ ప్రసాద, పలువురు అధికారులు పాల్గొన్నారు.

20 వేల మంది విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: శాంసంగ్ సీఎస్ఆర్ కార్యక్రమం 'శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్' నిర్వహిస్తున్నట్లు సంస్థ మార్కెటింగ్ ఇంచార్జి జె.ప్రతాప్ తెలిపారు. నగరంలోని సంస్థ షోరూం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా ప్రభుత్వ దృష్టికి మద్దతుగా, భారత యువతను భవిష్యత్‌కు సిద్ధమైన నైపుణ్యాలతో శక్తివంతం చేయాలనే తన నిబద్ధతను ఈ విస్తరణ మరల రుజువు చేస్తోందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 2024లో నాలుగు రాష్ట్రాల్లో ప్రారంభమై, ఈ సంవత్సరం 10 రాష్ట్రాలకు విస్తరించబడుతోందని తెలిపారు. 2025 నాటికి 20 వేల మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బిగ్ డేటా, కోడింగ్, ప్రోగ్రామింగ్ వంటి భవిష్యత్-టెక్ నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఇది గత సంవత్సరం 3,500 మంది విద్యార్థులకు ఇచ్చిన శిక్షణతో పోలిస్తే ఆరు రెట్లు ఎక్కువ అని తెలిపారు. సాంకేతిక శిక్షణతో పాటు, విద్యార్థులు కార్యాలయ సంసిద్ధతను పెంపొందించడానికి అవసరమైన సాఫ్ట్ స్కిల్స్‌లో మార్గదర్శకత్వం పొందుతారని తెలిపారు.


సిఎంకు ఆహ్వానపత్రం అందజేస్తున్న ఆలయ అధికారులు

సిఎం చంద్రబాబుకు దసరా ఉత్సవ ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ ఆలయం శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతోంది. అయితే, దసరా మహోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆహ్వానించారు దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం అధికారులు, అర్చకులు.. క్యాంప్ కార్యాలయంలో సిఎం చంద్రబాబును కలిసి ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా అర్చకులు సిఎం చంద్రబాబును ఆశీర్వదించి అమ్మవారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి ఇఒ శీనా నాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, అర్చకులు పాల్గొన్నారు.

భారత సాఫ్ట్ టెన్నిస్ జట్టుకు అనూష ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్



నగరానికి చెందిన ఎన్.అనూష భారత సాఫ్ట్ టెన్నిస్ జట్టుకు ఎంపికైనట్లు ఎపి సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. కొరియాలో ఈ నెల 13 నుండి 23వ తేదీ వరకు జరుగనున్న 9వ ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అనూష కొరియాలో శిక్షణ శిబిరంలో ఉందన్నారు. అనూష ఇప్పటికే ఏషియన్ గేమ్స్, వరల్డ్ ఛాంపియన్ షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనూషను రాష్ట్ర అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, వివిధ జిల్లాల సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

యూరియా నిల్వలపై సమీక్ష

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో రైతులు సాగు చేసిన పంటలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని మార్కెట్ యార్డు చైర్మన్ కోగంటి బాబు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో యూరియా నిల్వలపై మంగళవారం వ్యవసాయ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోగంటి మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమం పట్టని వైసిపి నాయకులకు అధికారం కోల్పోయాక అన్నదాత పోరుబాట పేరుతో రైతులపై మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కంచికచర్ల, వీరులపాడు మండలాలలో ప్రస్తుతం 2541 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వచ్చిందని, వ్యాపారుల వద్ద 128 మెట్రిక్ టన్నులు, సొసైటీ వద్ద మరో 15 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు విజయ్ కుమార్, మార్కెట్ యార్డు కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

యూరియా, ఎరువుల కొరత లేదు

- సోషల్ మీడియాలో వదంతులు సృష్టిస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరువూరు


రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

జిల్లాలో యూరియా, ఎరువులకు ఎక్కడా కొరత లేదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన తిరువూరు రెవెన్యూ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. తిరువూరు సొసైటీలో యూరియా పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా నానో యూరియా ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణకు, నేల సారాన్ని కాపాడుకునేందుకు యూరియాకు బదులు నానో యూరియాను స్ప్రే చేసుకోవాలని సూచించారు. ఇందుకు అవసరమైన డ్రోన్లను సమకూర్చేందుకు సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ భయాందోళనకు గురిచేసేలా సోషల్ మీడియాలో వదంతులను వ్యాప్తి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్నదాతలకు ప్రతిఒక్కరూ అండగా ఉండాల్సిన అవసరముందని పేర్కొనాఒనరు. అపోహలను నమ్మొద్దని, ఏవైనా సందేహాలుంటే కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు. గత మూడు రోజులుగా దాదాపు 82 వేల మంది రైతులను కలిసి ఎరువులపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 4,003 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మరో 1500 మెట్రిక్ టన్నుల యూరియా మార్గమధ్యంలో ఉందని వివరించారు. వరి నాటు వేసినప్పుడు ఒకటో విడతగా ఎకరానికి 30 కిలోలు, నాటు వేసిన 30 రోజులకు రెండో విడతగా 30 కిలోలు, నాటు వేసిన 60 రోజులకు మూడో విడతగా 30 కిలోల యూరియాను మాత్రమే వేయాలని, విచ్చల విడిగా యూరియా వాడితే భూమికి తీవ్ర నష్టం జరుగుతుందని రైతులకు వివరించారు. అనంతరం లక్ష్మీపురంలో డ్రోన్ సహాయంతో నానో యూరియాను స్ప్రే చేసే డెమోను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, ఎడిఎ రంగారావు, ఎఒ పి.పద్మ, ఎంపిడిఒ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నాం : వైసిపి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

నందిగామలో వైసిపి చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమం కూటమి ప్రభుత్వం పోలీసులతో అణిచివేసే ప్రయత్నం చేసిందని ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా రైతుల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు. యూరియా దొరకక రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ కార్యాలయల వద్ద శాంతియుత ప్రదర్శన నిర్వహించి ఆర్డీవోకి వినతి పత్రం అందించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కూటమి చెడగొట్టే ప్రయత్నం చేసిందన్నారు. ప్రభుత్వం ఎన్ని అవాంతరాలు సృష్టించిన రైతుల పక్షాన పోరాడతామని తెలిపారు.

నేడు కవి సామ్రాట్ జయంతోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

తెలుగులో మొదటి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, ఆంధ్రప్రదేశ్ తొలి ఆస్థానకవి 'కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ 130వ జయంతి ఉత్సవాన్ని తమ కళాశాల తెలుగు విభాగం, సంస్కార భారతి సంయుక్త నిర్వహణలో బుధవారం నిర్వహించనున్నట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల, పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త, కాశీకవి డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్‌కు విశ్వనాథ సాహితీ పురస్కారం అందించి సత్కరిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 8 గంటలకు లెనిన్ సెంటర్లోని విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి నివాళి అర్పిస్తామని పేర్కొన్నారు.

పారిశుధ్య నిర్వహణ మెరుగుపడాలి

- విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ


పారిశుధ్య కార్మికురాలితో మాట్లాడుతున్న ధ్యానంద్ర

నగరంలో పారిశుధ్య నిర్వహణలో మెరుగుదల ఉండాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ప్రకాశం బ్యారేజ్, విద్యాధరపురం, గొల్లపూడి బైపాస్ రోడ్, ఊర్మిళ సుబ్బారావు నగర్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డు, వన్‌టౌన్ కెనాల్ రోడ్, వినాయకుని గుడి ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పనులను మంగళవారం పరిశీలించారు. ఊర్మిళ సుబ్బారావు నగర్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికురాలితో మాట్లాడారు, తోపుడుబండ్లు సరిగ్గా పని చేస్తున్నాయా, నీలిరంగు డబ్బా, పచ్చ రంగు డబ్బాలో ఎటువంటి వ్యర్థాలను సేకరిస్తారు, పారిశుధ్య నిర్వహణలో ఏమన్నా సమస్యలు, ఇబ్బందులు ఉన్నాయా? అని వారితో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ జరగాలని, వ్యర్థాల సేకరణలో ఎటువంటి జాప్యం ఉండరాదని, ప్రతిరోజు ఇంటి వద్దనే వ్యర్థాలను సేకరించాలని కమిషనర్ అన్నారు. కెనాల్ రోడ్లో పాడైపోయిన ఫెన్సింగ్‌లకు మరమ్మతులు చేయించాలని, విద్యాధర పురం అంబేద్కర్ రోడ్‌లో జరుగుతున్న బ్రెయిన్ పనులను త్వరగా పూర్తిచేయాలని, ఊర్మిళా సుబ్బారావు నగర్‌లో ఉన్న మేజర్ అవుట్ఫాల్ట్ డ్రైన్‌ను పరిశీలించే నిరంతరం డిసిల్టింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

నాయకత్వ శిక్షణతో ఆత్మవిశ్వాసం

- నాయకత్వ నైపుణ్య శిక్షకులు సచిన్ కామత్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ



నాయకత్వ శిక్షణ పొందటం వల్ల ఆత్మవిశ్వాసం పెరగటంతోపాటు సమాజ అభివృద్ధికి తోడ్పడే కొత్త ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలు పెరుగుతాయని ప్రముఖ నాయకత్వ నైపుణ్య శిక్షకులు, ఇంక్యుబేషన్ ఆఫ్ ఎక్సలెన్స్ వ్యవస్థాపకులు సచిన్ కామత్ అన్నారు. కెబిఎన్ కళాశాల కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యాన లీడర్ షిప్ ట్రైనింగ్ క్యాంప్ మంగళవారం జరిగింది. ప్రధానవక్తగా పాల్గొన్న సచిన్ కామత్ మాట్లాడుతూ లీడర్‌షిప్ ట్రైనింగ్ ద్వారా వ్యక్తుల్లో నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసి, వారిని సమర్థవంతమైన నాయకులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. రిసోర్స్ పర్సన్ క్లారిస్సా జతన్న మాట్లాడుతూ దూరదృష్టి, కమ్యూనికేషన్ స్కిల్స్, సరైన నిర్ణయాలు తీసుకోవడం, సమస్యల పరిష్కారం, భావోద్వేగాల నియంత్రణ తదితర అంశాల గురించి ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ నైపుణ్యాలు పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిజి కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేష్, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఎ.రవికిరణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

దుర్గగుడి ఆరోగ్య కేంద్రానికి వైద్యుల నియామకం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : దుర్గగుడి ఆరోగ్య కేంద్రానికి వైద్యులను కేటాయిస్తూ వైద్య ఆరోగ్యశాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి వేలాది యాత్రికులు సుదూర ప్రాంతాల నుండి విచ్చేస్తుండగా వారి ఆరోగ్య భద్రత నిమిత్తం అర్హత కలిగిన వైద్యులను డిప్యుటేషన్‌పై కేటాయించాలని ఇటీవల దేవస్థానం ఈవో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు లేఖ రాశారు. దేవస్థానం ఈవో లేఖకు స్పందించి, ఇద్దరు అర్హత కలిగిన వైదుఓయలను డిప్యుటేషన్ విధానంపై దుర్గగుడి ఆరోగ్య కేంద్రానికి కేటాయించారు. విజయవాడ కొత్తపేట యుఎఫ్‌డబ్ల్యుసిలో పని చేస్తున్న డాక్టర్ సురేష్ బాబు, కృష్ణలంక యుపిహెచ్‌సిలో పనిచేస్తున్న డాక్టర్ ఉదయకృష్ణలను దేవస్థానంలో విధులు నిర్వర్తించాల్సిందిగా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలిచ్చింది. యాత్రికుల సౌకర్యర్థం దేవస్థానం ఆరోగ్యకేంద్రంను మెరుగు పరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, అర్హత కలిగిన సిబ్బంది, సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, యాత్రికుల భద్రతే ప్రధానంగా ముందుకు సాగుతున్నామని, అటు మహా మండపం వైపు, ఇటు ఘాట్ రోడ్ వైపు రెండు వైపులా అంబులెన్సు ఏర్పాటు చేసామని ఈవో తెలిపారు.